మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493

సహాయ

మీడియా సర్వీసు రి.

3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

అనుక్షణం ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 25 శుక్రవారం అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 39








## తదుపరి సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా

- నవంబర్ 11న ప్రమాణస్వీకారం
- ముగియనున్న సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం

2



**దిల్లీ-నవభూమిబ్యూరో:** సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ కాలం నవంబర్ 10న ముగియనున్న నేపథ్యంలో తదుపరి సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే.

ఇందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా సీజేఐగా కొనసాగనున్నారు.

జస్టిస్ సంజీవ్ ఖన్నా 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 1983లో దిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్న సంజీవ్ ఖన్నా ఇక్కడి తీస్‌హజారీ జిల్లా కోర్టు, హైకోర్టు, ట్రైబ్యునళ్లలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2005లో దిల్లీ

## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

- రూ.358 కోట్లు విడుదల..
- ఒక్కో కార్మికునికి రూ.93,750 లబ్ధి
- గత ఏడాది కన్నా రూ. 50 కోట్లు అధికం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

సింగరేణి కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పారు. దీపావళి బోనస్ ప్రకటించారు. సింగరేణి కార్మిక కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా దీపావళికి ముందే బోనస్ ప్రకటిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

గతేడాది సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాల ఆధారంగా బోనస్‌ను ప్రకటించినట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ బోనస్ వల్ల ఒక్కో కార్మికునికి రూ.93,750 లబ్ధి చేకూరనుంది. సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ సైతం చెల్లించింది. బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల చేసింది. గత ఏడాది కన్నా ఇది రూ. 50 కోట్లు అధికంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

**ఒక్కో కార్మికుడికి రూ.93,750**

దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు

## ఏపీపై కేంద్రం వరాలు

- ఏపీలో రైల్వే నుంచి రోడ్డు వరకు..
- పలు కీలక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్
- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పలు ప్రాజెక్టులకు నిధులు
- విశాఖ రైల్వే జోన్‌పై దాటవేసిన రైల్వే మంత్రి

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీకి కీలకమైన విశాఖ రైల్వే జోన్ మినహా.. మిగిలిన వాటి విషయంలో కేంద్ర ప్రభుత్వం తాజాగా వరాల జల్లు కురిపించింది.

రైల్వే నుంచి రోడ్డు వరకు.. పలు కీలక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాజాగా రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్‌లో పలు ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడంతోపాటు.. వాటికి మాస్టర్ ప్లాన్ కూడా మంజూరు చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు.

**ఇవీ విశేషాలు..**

విశాఖ రైల్వే జోన్ వ్యవహారంపై చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. ఈ జోన్ వ్యవహారం.. రాష్ట్ర విభజన సమయం నుంచి పెండింగులో ఉందన్నారు. దీనిని పూర్తి చేయాలని చాలా సార్లు కోరామని కూడా.. చెప్పారు. విశాఖ రైల్వే జోన్ ఇస్తే.. కావాల్సిన సదుపాయాలు, భూములు కూడా ఇస్తామన్నారు. అయితే.. ఈ విషయం పరిశీలనలో ఉందంటూ.. అశ్వినీ వైష్ణవ్ దాట వేశారు.

అనంతపురం జిల్లా పరిటాలను మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇక్కడ కార్గో టెర్మినల్ ఏర్పాటు కానుంది. దీనివల్ల 2 నుంచి 5 వేల మందికి ఉపాధి కలగనుంది.

ఏపీలో 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తద్వారా స్థానిక ప్రాంతాల అభివృద్ధి, చిరు వ్యాపారులకు ప్రోత్సాహం లభించనుంది. అదేవిధంగా ఉపాధికల్పనకు కూడా ఈ రైల్వే స్టేషన్లు దోహద పడనున్నాయి. ఏపీలో 160 కిలో మీటర్ల వేగంతో సెమీ హైస్పీడ్ రైళ్లు నడిచేలా మూడు లైన్లను అభివృద్ధి

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు

- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ప్రభుత్వానికి సహకరించాలి
- ఉద్యోగులకు సీఎం విజ్ఞప్తి
- ఆర్థికేతర అంశాలు పరిష్కారం
- ఉద్యోగుల సమస్యలపై సబ్ కమిటీ

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని.. ప్రభుత్వానికి సహకరించాలంటూ ఉద్యోగులను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గురువారం.. ఉద్యోగ సంఘాలతో సమావేశమైన సీఎం..

ఆర్థికేతర అంశాలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. సబ్ కమిటీ ఛైర్మన్‌గా భట్టి విక్రమార్క.. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉద్యోగుల సమస్యలపై త్వరలో సబ్ కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రేపు సాయంత్రంలోపు డీఏలపై స్పష్టత ఇస్తామని రేవంత్ తెలిపారు. భేటీ అనంతరం జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ, 51 డిమాండ్లపై సీఎం మాతో

## ఎమ్మెల్సీ ఎన్నికలపై భాజపా దృష్టి

- పలు కమిటీలు ప్రకటించిన పార్టీ సభ్యత్వాలు,స్థానిక సంస్థలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చ,కమిటీల ఏర్పాటు
- 2,3 రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా దృష్టి కేంద్రీకరించింది. ఈ మేరకు భాజపా కార్యాలయంలో వివిధ మోర్చాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జాతీయ నేతలతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి సునీల్ బన్సల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ సమావేశమయ్యారు. ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై చేపట్టాల్సిన ఆందోళనపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, ఆందోళన కార్యక్రమాలపై కమిటీలు ఏర్పాటు చేశారు. రెండు మూడు

## ఆసహానం..ఆక్రోషం..ఆవేశం

- సీఎం సీఎం అని నినాదాలు చేస్తున్న కార్యకర్తలపై జగన్ గుస్సా
- అసహనానికి గురై మైకు వదిలి వెళ్లిపోయిన మాజీ సీఎం
- జైల్లో ఉన్న నందిగం సురేశ్‌ను కలిసేందుకు వెళ్లినప్పుడు ఇదే తంతు
- మీడియా అడుగుతున్న ప్రశ్నలు దాటివేత

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

జగన్ మాజీ సీఎం, వైసీపీ చీఫ్ గా ఉన్నారు. ఆయన గతంలో కూడా అయిదేళ్ళ పాటు విపక్ష నేతగా వ్యవహరించారు. అయితే ఆనాడు లేని అసహనం ఇపుడు ఆయనలో కనిపిస్తోంది అని అంటున్నారు.

అప్పట్లో వైసీపీకి 67 సీట్లు దక్కాయి. ఇపుడు కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయి.

ఆ బాధ చాలా తీవ్రంగా ఉంది. ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం కొలువు తీరి అయిదు నెలలు అవుతున్నా జగన్ మాత్రం 2024 ఎన్నికల ఫలితాలు మిగిలిచిన చేదు అనుభవాన్ని మరచిపోలేకపోతున్నారు అని అంటున్నారు.

ఇక జగన్ కి ఒకనాడు ఎంతో ఇష్టమైన మాట అందమైన నినాదంగా చెవులకు తాకినది ఇపుడు వినడానికే ఇబ్బందికరంగా ఉందా అని అంటున్నారు. 2014 నుంచి 2019 దాకా జగన్ ఎక్కడికి వెళ్ళినా ఆయన అభిమానులు సీఎం అంటూ నినాదాలు చేస్తూ వచ్చేవారు. జగన్ దానిని చిరునవ్వుతో స్వీకరించేవారు.

అయితే ఇపుడు మాత్రం అదే సీఎం నినాదాలను ఆయన వద్దు అనుకుంటున్నారా అన్న చర్చ వస్తోంది. ఇక అయిదేళ్లు సీఎం గా పనిచేసిన జగన్‌కి అప్పట్లో ఇవే నినాదాలు ఎంతో హుషార్‌ని ఇచ్చాయి. కానీ ఇపుడు మాత్రం అదోలాగ ఉన్నాయా అని అంటున్నారు విజయనగరం జిల్లా గుర్లలో అతిసార బాధితులను జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాను ఉద్దేశించి జగన్ మాట్లాడుతూండగా సీఎం అని అభిమానులు అదే పనిగా నినాదాలు చేస్తూ వచ్చారు. దాంతో ఒక దశలో అసహనానికి లోను అయిన జగన్ మైకు వదిలేసి వెళ్లిపోయారు. ఆయనను జిల్లా వైసీపీ ప్రెసిడెంట్ మజ్జి శ్రీనివాసరావు వెనక్కి తీసుకుని వచ్చారు.

ఆ తరువాత ఆయన ప్రజలకు అభిమానులకు నచ్చచెబితే జగన్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. అయితే జగన్ ఈ తరహాలో వ్యవహరించడం పట్ల మాత్రం చర్చ సాగుతోంది. విపక్ష నేతగా రెండోసారి ఈ స్థానంలోకి మారాక జగన్ ఈ నాలుగైదు నెలలలో ఇలా బాహాటంగా అసహనం వ్యక్తం చేయడం ఇది రెండవసారి అని అంటున్నారు. ఆ మధ్య గుంటూరులోని జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ని జగన్ పరామర్శించారు. అపుడు జగన్ బయట మీడియాతో మాట్లాడుతూండగా మీడియా వారు ఆయన ప్రసంగం ముగియకముందే ప్రశ్నలు అడగడంతో జగ్న కి కోపం వచ్చేసింది. నేను మాట్లాడడం ఇక ఎందుకు అంటూ ఆయన అపుడు కూడా మీడియా మీట్ నుంచి వెళ్ళబోయారు.

ఇలా తరచూ జగన్ ఎందుకు అసహనానికి గురి అవుతున్నారన్న చర్చ అయితే వస్తోంది. నిజానికి జగన్ మీడియా మీటింగ్స్ కూడా చిత్రంగా ఉంటాయని అంటున్నారు. ఆయన తన వెంట తెచ్చుకున్న కాగితాలను మీడియా సమావేశంలో చదువుతూ మాట్లాడుతారు. అది అయిపోగానే ఆయన మీటింగ్ క్లోజ్ చేస్తారు. మీడియా అడిగే ప్రశ్నలకు బదులు పెద్దగా ఇవ్వరని ఆ ఇంటరాక్షన్ ఉండదని అంటూంటారు. ఇపుడు ఏకంగా జనాలు తోసుకుని వస్తున్నారని మీడియా మీటింగ్ కూడా నిర్వహించుకోనీయరా అని ఆయన పోలీసుల మీద కూడా కోపం ప్రదర్శించారు. మొత్తానికి చూస్తే సీఎం పదవి నుంచి దిగిపోయి ఘోరమైన ఓటమిని మూటకట్టుకున్న జగన్ కి ఇపుడు ఆ పదమే ఇబ్బందిగా మారిందని అంటున్నారు.

## సైనిక వాహనంపై ఉగ్రదాడి

**ఇద్దరు జవాన్లు సహా నలుగురు మృతి**



**శ్రీనగర్-నవభూమిబ్యూరో:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. బారాముల్లాలో సైనిక వాహనంపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు సైనికులు, మరో ఇద్దరు స్థానికులు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గాయపడినట్లు సమాచారం. గుల్మార్గ్‌లోని బోట్‌పత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. 18 రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన వాహనంపై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. జమ్మూకశ్మీర్‌లో గురువారం సాయంత్రం జరిగిన కాల్పుల్లో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. అతడిని ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ప్రీతమ్ సింగ్‌గా గుర్తించారు. ఈ ఘటన చోటుచేసుకున్న కొన్ని గంటలకే ఆర్మీ వాహనంపై దాడి జరిగింది. జమ్మూ కశ్మీర్‌లో గడిచిన 72 గంటల్లో సైనిక వాహనంపై రెండోసారి కాల్పులకు తెగబడ్డారు.

## తీవ్ర తుపానుగా మారిన దానా

- గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతోన్న తుపాన్
- పరదీప్‌కు 260 కి.మీ, ధమ్రాకు 290 కి.మీ
- దూరంలో తీవ్ర తుపాను కేంద్రీకృతం
- తుపాన్ ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో భారీ వర్షాలు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** వాయవ్య బంగాళాఖాతంలో దానా తీవ్ర తుపానుగా మారింది. గడిచిన 6 గంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. పరదీప్‌కు 260 కిలోమీటర్లు, ధమ్రాకు 290 కిలోమీటర్ల దూరంలో తీవ్ర తుపాను కేంద్రీ కృతమైంది. అర్ధరాత్రి నుంచి రేపు తెల్లవారుజాము లోపు తీరం దాటే అవకాశం ఉంది. ధమ్రా సమీపంలో తీరం దాటే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో వాతావరణం మేఘావృతమై ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. తీవ్రతుపాను ప్రభావంతో ని తీర ప్రాంతం వెంట ఈదురుగాలులు వీస్తున్నాయి. గరిష్ఠంగా 120 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది. ఇది దాదాపు 36 గంటలు తీవ్ర తుపానుగా కొనసాగుతుందని అంచనా వేస్తోంది. వాడరేవు, కృష్ణపట్నం, నిజాంపట్నం, మచిలీపట్నం, కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, కళింగపట్నం పోర్టులకు రెండో నంబరు హెచ్చరిక జారీ చేసినట్లు విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ముఖ్య అధికారి కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో.. శనివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. తీరం వెంబడి గురువారం రాత్రి వరకు 80 నుంచి 100 కిలో మీటర్ల వేగంతో, ఇవాళ రాత్రి నుంచి 100 నుంచి 110 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశముందని విపత్తుల నిర్వహణ కేంద్రం

## పెట్టుబడుల పేరుతో రూ.24 కోట్లకు టోకరా

**హైదరాబాద్-నవభూమి:** పెట్టుబడి పేరుతో బాధితుల నుంచి రూ.24 కోట్లు కాజేసిన నలుగురు నిందితులను హైదరాబాద్ ఆర్థిక నేరవిభాగం పోలీసులు అరెస్టు చేశారు. బైబ్యాక్ పేరుతో రూ.17 లక్షలు పెట్టుబడి పెడితే.. 100 నెలల పాటు ప్రతి నెలా రూ.30వేలు ఇస్తామని ఆకర్షించారు. దీనికి పలు ప్రాంతాల్లో స్థలాలను రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పారు. ఆ భూమిలో గంధపు చెట్లు నాటి 13-15 ఏళ్లకు 50శాతం వాటా ఇస్తామని నమ్మబలికారు. పెట్టుబడి పెట్టిన మొదటి 2 నెలలు చెప్పిన విధంగా రూ.30 వేలు చొప్పున ఇచ్చారు. డబ్బులు చెల్లించడం ఆపే శారు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్ర యించారు. మొత్తంగా 120 మంది బాధితుల నుంచి రూ. 24 కోట్లు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వైఎస్ కుటుంబ ఆస్తుల విలువ ఎంత?

- వైఎస్సార్ కుటుంబ ఆస్తులపై సర్వత్రా చర్చ
- సాక్షి గ్రూప్ పెట్టుబడులు వేల కోట్లలోనే
- హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ ఇల్లు,
- బెంగళూరులో అతిపెద్ద వాణిజ్య భవనం
- చాలా కంపెనీల్లో షేర్లు..వాటాలు



**అమరావతి-నవభూమిబ్యూరో**

దివంగత ముఖ్యమంత్రి ప్రజారంజక పాలకుడిగా పేరు తెచ్చుకున్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పుడు ఆయనకు ఆస్తులు ఎంత ఉండేవి. ఇప్పుడు ఆయన కుటుంబానికి ఆస్తులు ఎంత ఉన్నాయి?

అనే అంశాలు చాలా మందికి తెలియవు. నిష్కలంక రాజకీయ నాయకుడైతే రాజకీయాల్లో ఆస్తులు ఆహుతి కావడం తప్ప పెరిగేవేమీ ఉండవు. ముఖ్యమంత్రిగానో, ఎంపీగానో ఉంటూ ఆస్తులు కూడబెడితే అవినీతి చేసి సంపాదించారంటారు. వ్యాపారాలు చేసి సంపాదిస్తే ఈయనకు రాజకీయాలు ఎందుకు, పదవులు అడ్డం పెట్టకుని కోట్లు సంపాదించారనే చెడ్డపేరు వస్తుంది. వైఎస్సార్ కుటంబం స్వతహాగా స్థితిమంతమైందే. ఆయన తండ్రి రాజారెడ్డి వ్యాపారాల్లో బాగానే డబ్బు సంపాదించాడు. ఉన్నత కుటుంబం కావడం, ఇంట్లో ఎప్పుడూ పది మంది ఉంటూ వచ్చారు. పనివాళ్లు కూడా వైఎస్సార్ చిన్నప్పటి నుంచి ఉంటూ వచ్చారు. పేదరికమంటే పెద్దగా తెలియని వ్యక్తి వైఎస్సార్.

ఎన్నికల్లో పోటీ చేసిన సమయాల్లో ఆయన సన్నిహితులు, సమకాలికులు ఎంతో మంది ఆర్థికంగా ఆదుకున్నారు.

ఒక దశలో తన వద్ద డబ్బులు లేవని, బాగా ఇబ్బంది పడుతున్నానని ప్రముఖ క్రిష్టియన్ యాక్టివిస్ట్ కెఎ పాల్ వద్ద రూ. 25లక్షలు వైఎస్సార్ తీసుకున్నట్లు పాల్ ఆరోపించారు. అది కూడా వైఎస్సార్‌కు డబ్బులు ఇచ్చిన చాలా ఏళ్ల తరువాత చెప్పారు. రాజకీయంగా వైఎస్సార్‌ను దెబ్బతీసేందుకు ఈ విధంగా చేశారనే విమర్శలు కూడా వచ్చాయి. ఎన్నికల అఫిడవిట్లలోనూ తన ఆస్తులు కోట్లలోనే వైఎస్సార్ చూపించారు. అయితే చాలా కంపెనీల్లో తన వాటాలు వేరే వారి పేర్లపై ఉన్నట్లు కూడా అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. వైఎస్ జగన్ చదువు పూర్తి చేసుకుని వ్యాపార రంగంలోకి అడుగు పెట్టారు. వ్యాపారంలో మెళుకువలు తెలుసుకునేందుకు వైఎస్ఆర్ జగన్‌కు కొందరిని అటాచ్ చేసి వ్యాపారంలో బాగా పెరిగేలా చేశారు. ఆ తరువాత జగన్ రాజకీయాల్లోకి రావాలని భావించారు. గొప్ప వ్యాపార వేత్తగా జగన్‌ను చూడాలనుకున్న వైఎస్ఆర్ కలలు కాస్త దెబ్బతిన్నాయి. కొడుకు అడుగుతున్నాడు కాబట్టి కాదనలేక కడప పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా పోటీచేయించి గెలిపించారు. అప్పటికే తండ్రి పదవిని అడ్డంపెట్టుకుని కొడుకు చాలా వరకు డబ్బు సంపాదించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలను అసెంబ్లీలో సైతం వైఎస్ఆర్ తిప్పికొట్టారు. కావాలంటే తన కొడుకుపై విచారణ జరిపించుకోవచ్చని ఛాలెంజ్ కూడా విసిరారు. వైఎస్సార్ మరణంతో కుటుంబం, రాష్ట్రం ఒక గొప్ప నాయకుడు, ఒక గొప్ప తండ్రిని కోల్పోయింది. అప్పటికే రాజకీయాల్లో ఉన్న వైఎస్ జగన్ కాంగ్రెస్ పెద్దలతో పోరాడలేక సొంత పార్టీ పెట్టారు. తండ్రి పోటీ చేసిన పులివెందుల నుంచి తాను పోటీ చేసి విజయం సాధించి తండ్రి బాటలోనే సీఎం కాగలిగారు. అప్పటికే ఆయనకు వేల కోట్లలో ఆస్తులు ఉన్నాయి. సాక్షి దిన పత్రిక పారంభమైంది. సాక్షి టీవీ కూడా ప్రారంభమైంది. సాక్షి గ్రూప్ పెట్టుబడులు వేల కోట్లలో ఉండటం గమనార్హం. ఇవే కాకుండా చాలా పవర్ ప్రాజెక్టులు, సిమెంట్, ఇతర కంపెనీలు ఉన్నాయి. పులివెందుల నియోజకవర్గం నుంచి పోటీ చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల విలువ తక్కువగా చూపించారనే విమర్శలు వచ్చాయి.

# బోథ్‌లో పెద్దపులి కలకలం.. అటవీ ప్రాంత్రాన్ని జల్లడపడుతున్న ఫారెస్ట్ సిబ్బంది



**ఆదిలాబాద్: -నవభూమి:** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో పెద్దపులి సంచారం కలకలం సృష్టిస్తున్నది. రెండు రోజుల క్రితం మండలంలోని చింతలబోరి గ్రామశివారులో ? అటవీ సిబ్బందికి కనిపించిన పులి.. మళ్లీ బుధవారం ఉదయం 6 గంటలకు చింతలగూడ పరిసరాల్లో ఓ మహిళ కంటపడింది. దీంతో భయాందోళనలకు గురైన ఆమె స్థానికులకు సమాచారమిచ్చింది. గ్రామస్థులు వెళ్లి చూడగా అది అప్పటికే పత్తి చేనులో నుంచి అటవీ ప్రాంతంలోకి వెళ్లింది. కొంతసేపటి తర్వాత కొండ ప్రాంతంలోని పొలం వద్ద కట్టేసిన ఎద్దులు పులిని చూసి తాళ్లు తెంపుకొని గ్రామానికి పరుగు తీశాయి. ఈ నేపథ్యంలో అటవీ సిబ్బంది పులి జాడను కనిపెట్టే పనిలో పడ్డారు.సుమారు 20 మంది బేస్‌క్యాంపు సిబ్బంది పులిని పట్టుకునేందుకు అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలో బాబెరతండాలోని జాదవ్ దిలీప్‌నకు చెందిన ఎద్దుపై చింతగూడ అటవీ ప్రాంతంలో పెద్దపులి దాడి చేసి చంపినట్లు అటవీ సిబ్బంది గుర్తించారు. దీంతో పెద్దపులి కదలికలను గుర్తించేందుకు ఆ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి సమయంలో ఒటరిగా బయటికి వెళ్లొద్దని తెలిపారు. త్వరలోనే పులిని పట్టుకుంటామని చెప్పారు.



# మెదక్ కొత్త మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభం




**మెదక్-నవభూమి:** జిల్లాలోని నూతన మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ , ఇంచార్జీ మినిస్టర్ కొండా సురేఖ క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనరసింహ మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలలో తరగతుల ప్రారంభోత్సవంలో పాల్గొనడటం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎనిమిది మెడికల్ కళాశాలలు రావాలని ఎంతో శ్రమించామన్నారు.దేశంలో, రాష్ట్రంలో అత్యధికంగా డయాబెటీస్ పెరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేజర్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్ణయం తీసుకుందన్నారు. 90 శాతం ట్రీట్మెంట్ అనేది హైదరాబాద్‌కు వెళ్లకుండా జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాబోయే విద్యా సంవత్సరం నర్సింగ్, పారా మెడికల్ కళాశాల మంజూరు చేస్తామని ప్రకటించారు. రాజకీయాలు శాశ్వతం కాదన్నారు. ప్రజలకు వైద్యం, విద్య, సంక్షేమం అందించాలన్నదే తమ ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణలో హైవేలపై 74 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి దామోదర్ రాజనరసింహ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రధానిగా మోడీ 327 కొత్త మెడికల్ కళాశాలలు ఇచ్చారన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి వినతిపత్రం అందించామని తెలిపారు. తెలంగాణకు ఏయిమ్స్ ఇచ్చింది మోడీ అని అన్నారు. పేదలకు ఫ్రీగా ఉచిత వైద్యం అందించాలన్నదే మోడీ సర్కార్ లక్ష్యమని ఎంపీ తెలిపారు. మెదక్‌లోని మెడికల్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని జిల్లా ఇంచార్జి మినిస్టర్ కొండా సురేఖ తెలిపారు. విద్యార్థులు ఉత్తమ డాక్టర్లుగా కావాలని మంత్రి ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీపై తమ్మినేని సెన్సేషనల్ కామెంట్స్



**ఖమ్మం-నవభూమి:** బీజేపీపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు యత్నిస్తోందని, అలాగే వాగ్ధానాలను నెరవేర్చలేని స్థితిలో ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో బీజేపీకి గతంలో కంటే తక్కువ సీట్లు వచ్చాయని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంపైనా సీపీఎం నేత పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని చెబుతూనే, రైతు బంధుపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు.గురువారం జిల్లాలోని నేలకొండపల్లి మండలం ముఠాపురం మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీది దుర్మార్గపు సిద్ధాంతమని వ్యాఖ్యలు చేశారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టె పని బీజేపీ చేస్తోందని ఆరోపించారు. వాగ్ధానాలను అమలు చేయలేని స్థితిలో బీజేపీ ఉందన్నారు. ఈ విధానం కొనసాగితే దేశం విచ్ఛినం అవుతుందని అన్నారు. బీజేపీని గద్దె దించడానికి ఇండియా కూటమి ఏర్పాటు చేశామని తెలిపారు. కాంగ్రెస్ వర్గ స్వభావం తమకు తెలుసన్నారు. బీజేపీ పరిపాలన కొనసాగితే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. బీజేపీ గతంలో కంటే సీట్లు కోల్పోయిందని.. చావు తప్పి కన్నులొట్ట పోయి అధికారంలోకి వచ్చిందంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తోందని మండిపడ్డారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ కుటుంబ పరిపాలనతో, అవినీతితో వ్యతిరేక వచ్చిందన్నారు. కాంగ్రెస్ చాలా బలహీనంగా ఉన్నప్పటికీ కేసీఆర్ మీద కోపంతో గెలిచిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్‌పై వ్యతిరేకత పెరుగుతోందంటూ సంచలన కామెంట్స్ చేశారు. రుణమాఫీ పూర్తిగా అమలు జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బు కొరతతోనే రుణమాఫీ చేయడం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు ఎత్తేసే ఆలోచనలో ఉందేమో ప్రకటన చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించడం లేదని విమర్శించారు. చేసిన వాగ్ధానాలను అమలు చేయకుండా హైడ్రా పేరుతో కొత్త వాటిని అమలు చేస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.హైదరాబాద్‌లో రిజిస్ట్రేషన్ చేసిన భూమిని చట్టబద్ధం అని ప్రజలు అనుకున్నారని.. కానీ నోటీసులు కూడా ఇవ్వకుండా వాటిని కూలగొడితే తాము ఖండించామన్నారు. హైదరాబాద్‌లో కెమికల్ ఫ్యాక్టరీ వ్యర్థాలను మూసీ నదిలోకి వదలడం వల్లనే కలుషితం అవుతోందని తెలిపారు. 15 వేల కుటుంబాలు మూసీ నదిపై ఉన్నాయని.. వాటిని కూలగొడతామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారన్నారు. ముందు డబుల్ బెడ్ రూం ఇచ్చిన తరువాతనే పేదల ఇళ్లు కూలగొట్టాలని సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు.

# ఏఐసీసీ చీఫ్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన లేఖ..



**హైదరాబాద్-నవభూమి:** ముఖ్య అనుచరుడి హత్యతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర మనోవేదనకు గురైన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన అసహానాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యథతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు."నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు" అంటూ లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు.

# పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించండి : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కోరారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను జగదీశ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పత్తి రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. వరదలకు గురైన పత్తి రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని.. ఎక్కడ కూడా వారికి ఒక రూపాయి సాయం చేసినట్లు గానీ.. వారి నష్టాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. అదే సమయంలో పత్తికి సంబంధించి మన రాష్ట్రం పట్ల కేంద్రం కూడా వివక్ష చూపిస్తుందన్నారు. వాస్తవానికి గుజరాత్ రాష్ట్రం పండించే పత్తి కంటే తెలంగాణ రాష్ట్రం రైతాంగం పండించే పత్తి మంచిదని, నాణ్యమైందని అనేక సందర్భాల్లో (సిసిఐ) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రశంసించిందిన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణ రైతాంగానికి రూ. 8257 మద్దతు ధరను ఇప్పించాలని కోరారు. అలాగే తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ. 475 బోనస్‌ను కూడా ఇప్పించాలని డిమాండ్ చేశారు. వరుసగా అకాల వర్షాలతో పత్తి తడిసిపోయి దెబ్బతిన్నదని.. రావలసిన దిగుబడి కూడా అందలేదని.. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అంచనా ప్రకారం ఎకరానికి 10 నుంచి 12 క్వింటాలు వరకు రావాల్సిన పత్తి ఈ ఏడాది అకాల వర్షాలతో నాలుగు క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.

# నా కూతురు మృతికి కారణమైన అత్తింటివారు అదృశ్యమయ్యారు..!




**మహబూబ్‌నగర్ -నవభూమి:** ఆ తండ్రి తన కూతరును అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేశాడు. విద్యాబుద్ధులు నేర్పించి యుక్త వయసురాగానే సంప్రదాయబద్ధంగా ఘనంగా పెండ్లి జరిపించాడు. అత్తారింట్లో సంతోషంగా ఉంటుందని నమ్మిని ఆ తండ్రి ఆశలు అడియాసలయ్యాయి. వరకట్నం వేధింపులతో తన కూతురు బలవన్మరణానికి పాల్పడిందని భావించిన తండ్రి వినూత్న రీతిలో నిరసన చేపట్టాడు.కూతురు మృతికి కారణమైన భర్త, అత్త, ఆడపడుచు కనిపిస్తే నాకు సమాచారమివ్వండి అంటూ జాతీయ రహదారిపై(బాధితురాలి తండ్రి వారి ఫొటోలతో కూడిన ఫ్లెక్సీ(ఏర్పాటు చేయడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే..కర్ణాటకలోని సేడం తాలూకా శంకర్‌పల్లికి చెందిన చెన్నప్పగౌడ తన కూతురు జయలక్ష్మిని నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుదేబల్లూర్ గ్రామానికి చెందిన శంకర్ రెడ్డితో 3ఏళ్ల క్రితం పెళ్లి చేశారు.కాగా, వరకట్న వేధింపులతో ఏడాది క్రితం జయలక్ష్మి ఆత్మహత్య చేసుకుంది. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో.. ఆవేదనకు గురైన ఆ తండ్రి 'నా కూతురు మృతికి కారణమైన భర్త, అత్త, ఆడపడుచులు అదృశ్యమయ్యారు. కనిపిస్తే నాకు సమాచారమివ్వండి' అని జాతీయ రహదారిపై ఫ్లెక్సీ ఏర్పాటు చేశాడు. ఇది ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ మారింది.

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

**(1వపేజీ తరువాయి)**అందుకోనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలు జారీ చేయడం సంచలనంగా మారింది.

**దీపావళి బోనస్‌తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు**

ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లు కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి రూ.25వేలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,450లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆదేశాలపై సింగరేణి సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని ఆయన పర్సనల్ ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**దసరాకు రూ.796 కోట్లు బోనస్**

సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా దసరా బోనస్ ఇస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2023-24 ఏడాదిలో సింగరేణికి రూ.4,701 కోట్లు లాభం వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో భాగంగా సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి లాభాలు, విస్తరణ.. బోనస్‌కు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీడియాకు తెలియజేశారు. రాష్ట్రానికే తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థ రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలతో పాటు ఇతర సంస్థలకు బొగ్గు సరఫరా చేయడంతో పాటు ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేస్తోంది అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.

# వైఎస్ కుటుంబ ఆస్తుల విలువ ఎంత?

**(1వపేజీ తరువాయి)**వివిధ సంస్థల్లో వాటాలు చూపినా, ఆ సంస్థలకున్న వాస్తవ విలువలను అందులో పేర్కొనలేదనేది ఒక అంశం. హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ ఇల్లు, బెంగళూరులో అతిపెద్ద వాణిజ్య భవనం ఉన్నా వాటి ఊసెత్తలేదు. సొంతగా కుటుంబానికి వాహనం లేదని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల అఫిడవిట్‌లో కుటుంబ ఆస్తులు రూ. 757.65 కోట్లుగా చూపించారు. వాస్తవ విలువ కొన్నివేల కోట్లు ఉంటుందని అంచనా.వైఎస్ జగన్ తన అఫిడవిట్‌లో సాక్షి దినపత్రిక, సాక్షి టెలివిజన్‌ను తమ ఆస్తులుగా పేర్కొన లేదు. కానీ వాస్తవానికి ఈ రెండు సంస్థల్లో మెజారిటీ వాటా ఆయనదే. సాక్షి దినపత్రిక ప్రచురించే జగతి పబ్లికేషన్స్‌లో 69.05 శాతం వాటా కార్మెల్ ఏషియా హోల్డింగ్ సంస్థకు ఉంది. జగతి పబ్లికేషన్ ప్రారంభ పెట్టుబడి రూ. 73.56 కోట్లు. వాస్తవానికి కార్మెల్‌లో గన్ పెట్టుబడి రూ. 8 లక్షలు. మిగతాదంతా వైఎస్ అధికారిలో ఉన్నపుడు కొందరికి చేసిన మేళ్లకు ప్రతిఫలమేననే వాదన ఉంది.బెంగళూరులోని జగన్ ఇంటి చిరునామాతో కార్మెల్ సంస్థను 2005 నవంబరు 13న ప్రారంభించారు. తాను రూ. 8 లక్షలు, తనకు సంబంధించిన సండూర్ పవర్ నుంచి రూ. 12 కోట్లు పెట్టుబడి పెట్టారు. అయితే సండూర్ పవర్ నుంచి వచ్చిన రూ. 12 కోట్లు వ్యాపారం చేసి సంపాదించారా? లేదా అనేది సందిగ్ధమే. మారిషస్‌కు చెందిన ప్లూరీ ఎమర్జింగ్, 2ఐ కేపిటల్ నుంచి వచ్చిన రూ. 124.6 కోట్ల నిధుల నుంచి కార్మెల్‌లోకి మళ్లించారనే విమర్శలు ఉన్నాయి. కార్మెల్ ఏషియా సంస్థలో ఒక్కోషేరు ముఖ విలువ రూ. 10 రూపాయలు. కానీ తండ్రి వైఎస్సార్ నుంచి సాయం పొందిన వివిధ కంపెనీలు రూ. 252 రూపాయల ప్రీమియం చెల్లించి మొత్తం రూ. 82.14 కోట్లు ఇచ్చాయి. అక్కడి నుంచి ఈ నిధులు కార్మెల్ రూపంలో జగతిలోకి వెళ్లాయని కొందరు చెబుతుంటారు. కార్మెల్ నుంచి జగతిలోకి ప్రారంభ పెట్టుబడి కింద రూ. 73.56 కోట్లు వెళ్లాయి.సీఎం జగన్ ఆస్తులు రూ. 529 కోట్లు. అప్పటికి ఆయన చేతిలో రూ. 7వేలు మాత్రమే ఉన్నాయి. (ఎన్నికల అఫిడవిట్ ప్రకారం) జగతి పబ్లికేషన్స్ లిమిటెడ్‌లో ప్రారంభ పెట్టుబడి కింద ఒక్కోషేరు రూ. 10 రూపాయల చొప్పున జగన్ తీసుకున్నారు. ఒక్కోషేరు రూ. 360 రూపాయల చొప్పున కొందరు కొనుగోలు చేశారు. ఇలా సాక్షిలోకి మొత్తం రూ. 1,246 కోట్లు వచ్చాయి. తాజా వివరాల ప్రకారం జగతి పబ్లికేషన్స్‌లో మొత్తం షేర్లు రూ. 10,65, 58,481లు ఉన్నాయి. ఇందులో కార్మెల్ ఏషియాకు ఉన్న షేర్లు రూ. 7,35,81,022లు. అంటే జగతి పబ్లికేషన్స్‌లో కార్మెల్ ఏషియా వాటా 69.05 శాతం. వివిధ సంస్థలకు జగతి పబ్లికేషన్స్‌లో రూ. 10 ముఖ విలువ కలిగిన షేరుపై రూ. 350 ప్రీమియం వసూలు చేసి వాటాలు ఇచ్చారు. అంటే ఒక్కోషేరు విలువ రూ. 360గా ఉంది. ఈ లెక్కన జగతి పబ్లికేషన్స్‌లో కార్మెల్ ఏషియా సంస్థకు ఉన్న వాటా విలువ రూ. 2,648 కోట్లు అవుతుంది. అంటే కార్మెల్ ఏషియా సంస్థలో జగన్ సొంతంగా పెట్టింది రూ. 8లక్షలే అయినప్పటికీ వాస్తవ విలువ 2,648.91కోట్లు.బెంగళూరులోని బన్నేరుఘట్ట రోడ్డులో జగన్‌కు ఐదెకరాల స్థలంలో 7 అంతస్తుల వాణిజ్య భవనం ఉంది. క్లాసిక్ రియాల్టీ పేరిట ఉన్న ఈ భవనంలో 99.99 శాతం వాటా జగన్ దంపతులదే. ఈ క్లాసిక్ రియాల్టీలో జగన్ పెట్టుబడి విలువ రూ. 65.19కోట్లు. భారతీరెడ్డి పెట్టుబడి విలువ రూ. 4.55కోట్లు. మొత్తం పెట్టుబడి విలువ రూ. 70 కోట్లు ఉన్నట్లు చూపించారు. ఐతే క్లాసిక్ రియాల్టీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఆదాయ, వ్యయాల తాజా వార్షిక లెక్కల ప్రకారం గడిచిన ఏడాదికి రూ. 52 కోట్లకు పైగా లాభాన్ని చూపారు. దీనిని బట్టి ఈ భవనానికి ఉన్న వాస్తవ విలువ పరిగణలోకి తీసుకోవచ్చు. 2011 నాటికి ఈ భవనం విలువ రూ. 400 కోట్లు ఉంటుందని అంచనా. గడిచిన 13 ఏళ్లలో బెంగళూరులో స్థిరాస్తి ధరలు భారీగా పెరిగాయి. ఈ లెక్కన ఈ భవనం విలువ ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.జగన్ ఆస్తులు 20 ఏళ్లలో బాగా పెరిగాయి. అఫిడవిట్‌లోని అంకెలను పరిగణలోకి తీసుకున్నా 43,405 శాతం పెరిగింది. 2004లో ఆదాయపన్ను శాఖకు సమర్పించిన రిటన్స్‌లో నికర ఆస్తుల విలువ 1.74 కోట్లుగా జగన్ చూపించారు. 2009 ఎన్నికల నాటికి విలువ రూ. 77.39కోట్లుగా చూపారు. 2011 నాటికి ఆస్తుల విలువ రూ. 445 కోట్లకు చేరింది. అనంతరం 2019 నుంచి సీఎంగా అధికారం చేపట్టిన తరువాత ఆస్తుల విలువ రూ. 510 కోట్ల నుంచి రూ. 757కోట్లకు పెరిగింది.

# తదుపరి సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా

**(1వపేజీ తరువాయి)**హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2006లో అక్కడే శాశ్వత న్యాయమూర్తిగా పదో న్నతి పొందారు. జస్టిస్ ఖన్నా ప్రస్తుతం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా, భోపాల్‌లోని నేషనల్ జ్యుడిషియల్ అకాడెమీ పాలక మండలి సభ్యుడిగానూ ఉన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు

**(1వపేజీ తరువాయి)**చర్చించారని.. 11 ఏళ్ల తర్వాత మంచి చర్చలు జరిగాయన్నారు. గతంలో ఇలాంటి చర్చలు జరగలేదన్నారు. 317 జీవో, హెల్త్ కార్డులు, డీఏలు, పీఆర్సీ, సీపీఎస? విధానంప కూడా చర్చించినట్లు ఆయన తెలిపారు. దీపావళి తర్వాత కేబినెట్ సబ్ కమిటీ 51 సమస్యలపై చర్చిస్తుందని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై భాజపా దృష్టి

**(1వపేజీ తరువాయి)**రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తామని సునీల్ బన్సల్ పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీలో ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, ఎన్. రామచందర్ రావు, ప్రదీప్ కుమార్, కాసం వెంకటేశ్వర్లు ఉన్నారు. ఆందోళన కార్యక్రమాల కమిటీలో అసెంబ్లీలో భాజపా ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, ఎంపీ జి. నగేశ్, ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త, వెంకటేష్ నేతకాని, సైది రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, భరత్, ప్రేమేందర్ రెడ్డి ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కమిటీలో ఎంపీ ఈటెల రాజేందర్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బూర నర్సయ్య గౌడ్, ఆరూరి రమేష్, వినోద్ రావు బంగారు శ్రుతికి చోటు కల్పించారు.

# తీవ్ర తుపానుగా మారిన దానా

**(1వపేజీ తరువాయి)**తెలిపింది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ముందు జాగ్రత్త చర్యగా ఈస్ట్రన్ రైల్వే సీల్దా డివిజన్‌లో ఇవాళ రాత్రి 8 గంటల నుంచి శుక్రవారం ఉదయం 10 గంటల మధ్య 190 రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు దక్షిణ మధ్య రైల్వే 14 రైళ్లను రద్దు చేసింది. ఇప్పటి వరకు దాదాపు 200 రైలు సర్వీసులను రద్దు చేయడం లేదా దారిమళ్లించినట్లు సమాచారం.

# ఏపీపై కేంద్రం వరాలు

**(1వపేజీతరువాయి)**చేస్తున్నారు. ఇవి.. అమరావతి-హైదరాబాద్, అమరావతి-చెన్నై, అమరావతి-బెంగళూరు.

పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజా రవాణాకు మెరుగైన వ్యవస్థ ఉండేలా మల్టీ ట్రాకింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయనున్నారు.శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన ప్రాంతమైన రణస్థలం వద్ద జాతీయ రహదారి ఏర్పాటుకు కూడా కేంద్రం ఓకే చెపింది. దీనికి సుమారు 250 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 6 లైన్ల రహదారి ఏర్పాటు చేయనున్నారు. ఫలితంగా పట్టణ ప్రజా రవాణా మరింత సులభతరం కానుంది.

# 28లోగా రాజీనామా చెయ్యాల్సిందే

## ట్రూడోకు సొంత పార్టీ ఎంపీల అల్టిమేటం

**న్యూఢిల్లీ/అట్టావా-నవభూమి:** భారత్‌పై కయ్యానికి కాలు దువ్వుతున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు సొంత పార్టీలోనే అసమ్మతి సెగ తగిలింది.

ఆయన వెంటనే పదవికి రాజీనామా చేయాలని పలువురు లిబరల్ ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ నెల 28లోగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని అల్టిమేటం ఇచ్చారు. బుధవారం నిర్వహించిన పార్టీ అంతర్గత భేటీలో అసమ్మతి సభ్యులు గళం విప్పారు. నేరుగా ట్రూడోపై తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూన్, సెప్టెంబరుల్లో జరిగిన ప్రత్యేక ఎన్నికల్లో లిబరల్ పార్టీకి కంచుకోట వంటి రెండు నియోజకవర్గాలను కోల్పోయింది. ట్రూడో నాయకత్వంలో పార్టీ రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని సర్వేలు కూడా సూచించాయి. ఈ పరిస్థితికి ట్రూడో వైఖరే కారణమని సమావేశంలో ఎంపీలు మండిపడ్డారు. ట్రూడో రాజీనామా చేయాలంటూ బ్రిటిష్ కొలంబియా ఎంపీ ప్యాట్రిక్ వీలర్ ప్రతిపాదించిన తీర్మానంపై మొత్తం 153 మంది లిబరల్ ఎంపీల్లో 24 మంది సంతకాలు చేశారని, ఈ నెల 28 వరకూ డెడ్‌లైన్ విధించినట్లు సీబీసీ న్యూస్ వర్గాలు తెలిపాయి. ఇది కొంతకాలంగా రగులుతున్న అంశమేనని, ఇప్పటికైనా వారు దీనిని బయటపెట్టడం అవసరమని ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ పేర్కొన్నారు. అయితే ఇదేమంత ఆందోళన చెందాల్సినంత విషయం కాదని, ఈ పరిస్థితులను ట్రూడో సమర్థంగా ఎదుర్కోగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా, 2025 అక్టోబరులో జరగబోయే ఎన్నికలకు పార్టీ సన్నాహకాలపైనా ఎంపీలు సంతృప్తిగా లేరు. ట్రూడోకు ప్రజాదరణ క్షీణించడం కూడా వారి అసంతృప్తికి కారణంగా కనిపిస్తోంది. లిబరల్ పార్టీ కంటే కన్జర్వేటివ్ పార్టీ 19 పాయింట్ల ఆధిక్యంలో ఉండటంతో రాబోయే ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదనే ఆందోళనతో ట్రూడో రాజీనామాకు ఎంపీలుడిమాండ్ చేస్తున్నారు.

**భారత్‌కు కెనడా వెన్నుపోటు: సంజయ్ వర్మ**


ఖలిస్థానీ తీవ్రవాదుల పట్ల కెనడా న్యాయ వ్యవస్థ అతి సున్నితంగా వ్యవహరిస్తూ వారికి తమ దేశంలో ఆశ్రయం కల్పిస్తోందని ఆ దేశం నుంచి వెనక్కు పిలిపించిన భారత రాయబారి సంజయ్ వర్మ విమర్శించారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతినేలా కెనడా వ్యవహరించిందని, ట్రూడో నేతృత్వంలోని ఆ దేశం భారత్‌ను వెన్నుపోటు పొడిచిందన్నారు. నిజ్జర్ హత్య కేసు విచారణ ప్రక్రియను ప్రశ్నించిన ఆయన ఈ కేసులో లారెన్స్ బిష్ణోయ్‌తో పాటు గోల్డీ బ్రార్ పేరును భారత్ సూచించిన తర్వాత వాంటెడ్ లిస్ట్ నుంచి బ్రార్ పేరు మాయం కావడంపై అనుమానాలు వ్యక్తం చేశారు.


**2 అంతస్థుల భవంతి అమ్మకం**

**హైదరాబాద్ మన్సూరాబాద్‌లో రెండు అంతస్థుల భవనం అమ్మకానికి కలదు. ప్రస్తుతం 30వేల రూపాయల అద్దె ప్రతినెలా వస్తుంది. వాస్తుప్రకారం నిర్మాణం. ఈస్ట్ ఫేస్. ఆసక్తి ఉన్న వారు దిగువ సెల్ నెంబర్‌లో సంప్రదించండి.9246213493**

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ శుక్రవారం 25 । అక్టోబర్ । 2024

## ఇండియా పోస్ట్‌కు షాక్..



**చెన్నై-నవభూమి:** వినియోగదారు నుంచి 50 పైసలు అదనంగా తీసుకున్న ఇండియన్ పోస్ట్‌కు వినియోగదారుల ఫోరం గట్టి షాక్ ఇచ్చింది. 50 పైసలతోపాటు నష్టపరిహారం కింద రూ.10,000బీ వ్యాజ్య ఖర్చుల కోసం రూ.5,000 చెల్లించాలని ఆదేశించింది. ఫిర్యాదుదారు ఏ మానష తన ఫిర్యాదులో చేసిన ఆరోపణల ప్రకారం, ఆయన 2023 డిసెంబరు 13న పొజిచలూర్ పోస్టాఫీసులో రిజిస్టర్డ్ లెటర్




బుక్ చేశారు.దానికి పోస్టాఫీసు ఇచ్చిన రశీదులో రూ.29.50 వసూలు చేసినట్లు తెలిపింది. కానీ ఆయన వద్ద నుంచి రూ.30 వసూలు చేసింది. తాను డిజిటల్ పేమెంట్ చేస్తానని ఆయన చెప్పినప్పటికీ, సాంకేతిక కారణాలను చూపి అధికారులు తిరస్కరించారు. దీనిపై వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ తీర్పు చెప్పు, సాఫ్ట్‌వేర్ సమస్య కారణంగా 50 పైసలను అదనంగా వసూలు చేయడం అనుచిత వ్యాపార విధానమని, ఇది సేవా లోపమేనని తెలిపింది.

## యువ వలసదారుడిపై ఉగ్రవాదులు కాల్పులు.. వారంలో మూడో దాడి



**శ్రీనగర్-నవభూమి:** జమ్మూకశ్మీర్‌లో వలసదారులను ఉగ్రవాదులు మళ్లీ లక్ష్యంగా చేసుకుంటున్నారు. వలస వచ్చిన ఒక యువకుడిపై తాజాగా కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన యువకుడ్ని ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలస కార్మికుడిగా పోలీసులు గుర్తించారు. ఈ వారంలో మూడో దాడిగా పేర్కొన్నారు. గురువారం ఉదయం త్రాల్‌లోని బటాగుండ్ గ్రామంలో వలస కార్మికుడిపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. గాయపడిన వ్యక్తిని ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌కు చెందిన 19 ఏళ్ల శుభమ్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. చేతికి బుల్లెట్ గాయమైన అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. యువకుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు.
కాగా, జమ్మూకశ్మీర్‌లో వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులు జరుపడం వారం రోజుల్లో ఇది మూడో దాడి. అక్టోబర్ 20న గందర్‌బాల్ జిల్లాలోని సోనామార్గ్ ప్రాంతంలోని నిర్మాణ స్థలంలో ఉన్నవారిపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో ఒక వైద్యుడు, ఆరుగురు వలస కార్మికులు సహా ఏడుగురు వ్యక్తులు మరణించారు. ఈ దాడి తమ పనే అని పాకిస్థాన్‌లోని లష్కరే తోయిబాకు చెందిన రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది.మరోవైపు అక్టోబర్ 18న షోపియాన్ జిల్లాలో బీహార్‌కు చెందిన అశోక్ చౌహాన్ అనే వలస కార్మికుడిని ఉగ్రవాదులు హతమార్చారు. జైనాపోరాలోని వడునా ప్రాంతంలో కాల్పుల గాయాలతో పడి ఉన్న చౌహాన్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

## 'ఇండియా' బ్లాక్ అభ్యర్థులంతా 'సైకిల్' గుర్తుపై పోటీ చేస్తారు: అఖిలేష్ యాదవ్



**లక్నో-నవభూమి;** ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిది స్థానాలకు త్వరలో జరుగనున్న ఉప ఎన్నికల్లో 'ఇండియా' బ్లాక్ అభ్యర్థులంతా 'సైకిల్' గుర్తుపై పోటీ చేస్తారని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తెలిపారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించడమే కూటమి లక్ష్యమని చెప్పారు. అయితే సీట్ల పంపకం ఇంకా ఖరారు కాలేదని అన్నారు. 'కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు ఐక్యంగా ఉన్నాయి. ఒక పెద్ద విజయం కోసం భుజం భుజం కలిపాయి. ఈ ఉప ఎన్నికల్లో ఘన విజయంతో 'ఇండియా' బ్లాక్ కొత్త చరిత్ర సృష్టిస్తుంది. అపూర్వమైన సహకారం, మద్దతుతో మొత్తం 9 అసెంబ్లీ సీట్లలో గెలవాలనే సంకల్పం, శక్తి ప్రతి 'ఇండియా' బ్లాక్ కార్యకర్తలో నిండి ఉంది' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశ రాజ్యాంగం, శాంతి భద్రతలు, వెనుకబడినవారు, దళితులు, మైనారిటీల గౌరవం కోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నట్లు అందులో పేర్కొన్నారు.కాగా, ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు నవంబరు 13న ఉప ఎన్నికలు జరుగనున్నాయి. కతేహరి (అంబేద్కర్ నగర్), కర్హల్ (మెయిన్‌పురి), మీరాపూర్ (ముజఫర్‌నగర్), ఘజియాబాద్, మఝవాన్ (మీర్జాపూర్), సిషామౌ (కాన్పూర్ నగరం), ఖైర్ (అలీఘర్), ఫుల్‌పూర్ (ప్రయాగ్‌రాజ్) , కుందర్కి (మొరాదాబాద్) సీట్లు ఖాళీ అయ్యాయి. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు లోక్‌సభ ఎంపీలుగా ఎన్నికయ్యారు. క్రిమినల్ కేసులో దోషిగా తేలడంతో ఎస్పీ ఎమ్మెల్యే ఇర్ఫాన్ సోలంకిపై అనర్హత వేటు పడింది. దీంతో సిషామౌ స్థానానికి కూడా ఉప ఎన్నిక జరుగుతోంది. అయితే ఖాళీ అయిన మిల్కిపూర్ (అయోధ్య) స్థానాన్ని ఈసీ పక్కన పెట్టింది.

## ట్రాఫిక్ జామ్.. వాహనాలను వదిలి నడుచుకుంటూ ఇంటికి వెళ్లిన ప్రయాణికులు..




**బెంగళూరు-నవభూమి:** మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. సాధారణ సమయంలోనే ఇలా ఉంటే.. ఇక వరుస సెలవులు, భారీ వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదు. నగరం మొత్తం ఎక్కడికక్కడ స్తంభించిపోతుంటుంది. కిలోమీటరు దూరానికి గంటల తరబడి రోడ్లపైనే పడిగాపులు కాయాల్సి వస్తుంది. దీంతో ప్రజలు తమ ట్రాఫిక్ కష్టాలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంటారు.తాజాగా నగరంలో మరోసారి అలాంటి పరిస్థితే తలెత్తింది. బుధవారం సాయంత్రం నగరంలో భారీ వర్షం కురిసింది. దీంతో ఎలక్ట్రానిక్ సిటీ ఫ్లైఓవర్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. టెకీలంతా తమ పనులను ముగించుకొని ఇంటికి వెళ్లే సమయం కావడంతో ఫ్లైఓవర్‌పై భారీగా జామ్ నెలకొంది. దాదాపు మూడు గంటలకు పైగా ఫ్లైఓవర్‌పైనే చిక్కుకుపోయిన పరిస్థితి. దీంతో విసుగుచెందిన కొందరు తమ కాళ్లకు పని చెప్పారు. వాహనాలను వదిలేసి నడుచుకుంటూ ఇంటి బాట పట్టారు ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## రూ.5.63 కోట్ల సిమ్లా హౌస్.. 4 కేజీల బంగారం.. ప్రియాంక గాంధీ ఆస్తుల వివరాలు ఇవే



**న్యూఢిల్లీ-నవభూమి:** నిన్న మొన్నటి వరకూ పార్టీ ప్రచారానికే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తొలిసారిగా క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల బరిలోకి దిగబోతున్నారు. ఈ మేరకు నామినేషన్ కూడా దాఖలు చేశారు. తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో కలిసి బుధవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలను ప్రకటించారు.తనకు 12 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ఉన్నట్టు ఎన్నికల అఫిడవిట్‌లో ప్రియాంక వెల్లడించారు. అందులో రూ.4.24 కోట్ల విలువైన చరాస్తులు కాగా, స్థిరాస్తులు రూ.7.74 కోట్లుగా ప్రకటించారు. మూడు బ్యాంకు ఖాతాల్లో వివిధ మొత్తాల్లో డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఉన్నాయన్నారు. తన భర్త వాద్రా బహుమతిగా ఇచ్చిన హోండా సీఆర్‌వీ కారుతో పాటు రూ.1.15 కోట్ల విలువైన 4,400 గ్రాముల బంగారు నగలు ఉన్నాయని తెలిపారు.
న్యూ ఢిల్లీలోని మెహ్రౌలీ ప్రాంతంలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి, ఫామ్‌హౌస్ భవనంలో సగం వాటా ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో తన పేరిట ఓ నివాస భవనం ఉందని.. ప్రస్తుతం దాని విలువ రూ.5.63 కోట్లు అని తెలిపారు. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరంలో తన మొత్తం ఆదాయం రూ.46.39 లక్షలు తెలిపారు. అద్దెలతో పాటు బ్యాంకులు, ఇతర పెట్టుబడులపై వడ్డీ రూపంలో ఈ ఆదాయాన్ని పొందానని ఆమె వివరించారు. తనపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు ప్రియాంక తెలిపారు. ఇక తన భర్త రాబర్ట్ వాద్రా ఆస్తుల నికర విలువ సుమారుగా రూ.65.54 కోట్లు అని ప్రియాంక గాంధీ వెల్లడించారు. అందులో రూ.37.9 కోట్లకు పైగా చరాస్తులు కాగా, రూ. 27.64 కోట్లకు పైగా స్థిరాస్తులు అని పేర్కొన్నారు.
ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ సోదరుడైన రాహుల్ గాంధీ రెండు స్థానాల్లో పోటీ చేసిన విషయం తెలిసిందే. రాయ్‌బరేలీ, వయనాడ్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత రాయ్‌బరేలీని అట్టే పెట్టుకుని వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో సోదరుడి రాజీనామాతో ఖాళీ అయిన వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి హస్తం పార్టీ ప్రియాంక గాంధీని బరిలోకి దింపింది. ఇక ఈ స్థానానికి ఉప ఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం నవంబర్ 13న నిర్వహించనుంది.

## తీవ్ర తుఫానుగా మారిన దానా.. ఈ రాష్ట్రాలపైనే ఎక్కువ ప్రభావం ఉంటుందన్న ఐఎండీ..




**చెన్నై-నవభూమి:** వాయువ్య బంగాళాఖాతం లో ఏర్పడిన దానా తీవ్ర తుఫాపై భారత వాతావరణశాఖ కీలక అప్‌డేట్ అందించింది. గడిచిన ఆరుగంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో వాయువ దిశగా కదులుతూ ఉదయం 8.30 గంటల వరకు పారాదీప్ కు ఆగ్నేయంగా 210 కిలోమీటర్ల దూరంలో, సాగర్ ద్వీపానికి 310 కిలోమీటర్ల దూరంలో తుఫాను కేంద్రీకృతమైందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. ఉత్తర, వాయువ్య దిశగా కదిలి ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యనున్న పూరీ, సాగర్ ద్వీపం మధ్య భితార్కనికా, ధమర దగ్గరలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం వేకువ జామున తుఫాను తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. గంటకు 100 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని చెప్పింది. తుఫాను ప్రభావం ఎక్కువగా ఒడిశా, పశ్చిమ బెంగాల్‌పై ఉంటుందని ఐఎండీ డీజీ డాక్టర్ మృత్యుంజయ్ మోహపాత్ర పేర్కొన్నారు.
తుఫాను తీరం దాటాక ఉత్తర వాయువ్య దిశగా కదులుతుందని.. దాని ప్రభావంతో దక్షిణ జార?ండ్‌లోనూ వానలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. గురు, శుక్రవారాల్లో జార?ండ్‌లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వివరించారు. ఇక తీవ్ర తుఫాను నేపథ్యంలో పూరీ బీచ్‌లో అలలు భారీగా ఎగిసిపడుతున్నాయి. సముద్ర తీర ప్రాంతం నుంచి పర్యాటకులతో పాటు స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భద్రక్ జిల్లాలో బలమైన గాలులు వీస్తున్నాయి. మరో వైపు తుఫాను నేపథ్యంలో భారత నావికాదళం మానవతా దృక్పథంతో సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. నౌకాదళ కమాండ్ ఒడిశా, ఏపీ, పశ్చిమ బెంగాల్ అధికారులతో కలిసి కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నది. నేవీ సహాయ కార్యక్రమాల్లో సహాయం అందించనున్నారు. అలాగే, అవసరమైతే ఆరోగ్య సేవలను అందించనున్నది.

## ఎయిర్ ఇండియా, ఇండిగో సహా.. 80కిపైగా విమానాలకు బాంబు బెదిరింపులు




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో వరుస బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా గత పది రోజులుగా ఎయిర్ ఇండియా సహా పలు విమానాలకు వరుస బాంబు బెదిరింపులు రావడం కలకలం సృష్టిస్తోంది. దేశ, విదేశాలకు వెళ్లే వందకుపైగా విమానాలకు ఇప్పటికే ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరో 80కిపైగా విమానాలకు ఎమర్జెన్సీ అలర్ట్ వచ్చింది.ఇండిగో, ఎయిర్ ఇండియా, విస్తారా, ఆకాశా ఎయిర్‌లైన్స్‌కు చెందిన దాదాపు 85 విమానాలకు గురువారం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇందులో 25 ఆకాశా ఎయిర్ ఫ్లైట్స్‌కాగా, 20 ఎయిర్ ఇండియా, 20 ఇండిగో, 20 విస్తారా ఫ్లైట్స్ ఉన్నాయి. సోషల్ మీడియా ద్వారా ఈ బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన అధికారులు ఆయా విమానాల్లో తనిఖీలు చేపట్టారు.
కాగా, గత పది రోజుల్లోనే (తాజా బెదిరింపులతో సహా) 250కిపైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఇలాంటి బెదిరింపులపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. నిందితులను నో ఫ్లై లిస్టులో చేర్చనున్నట్లు కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

**బాంబు బెదిరింపులతో 600 కోట్ల మేర నష్టం..!**

'విమానంలో బాంబు పెట్టాం' అని దుండగులు, ఆకతాయిలు పంపిస్తున్న హెచ్చరికలతో విమానాశ్రయాల్లో హైరానా నెలకొంటున్నది. ఏ విమానానికి బాంబు బెదిరింపు వచ్చినా కచ్చితంగా బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ(బీటీఏసీ) ప్రొటోకాల్, అంతర్జాతీయ మార్గదర్శకాల ప్రకారం తనిఖీల ప్రక్రియను చేపట్టాల్సిందే. దీంతో అనేక విమానాలు ఆలస్యమవుతున్నాయి. అప్పటికే ప్రయాణంలో ఉన్న విమానాలను ఉన్నపళంగా వేర్వేరు విమానాశ్రయాలకు దారి మళ్లించాల్సి వస్తున్నది. ఫలితంగా విమానయాన సంస్థలు నష్టపోతున్నాయి. గత తొమ్మిది రోజుల్లో వచ్చిన బాంబు బెదిరింపులకు విమానయాన సంస్థలు దాదాపుగా 600 కోట్లు నష్టపోయి ఉంటాయని గతంలో ఓ విమానయాన సంస్థలో పని చేసిన ఓ అధికారి తెలిపారు. సాధారణంగా ఒక డొమెస్టిక్ విమాన సర్వీసుకు అంతరాయం కలిగితే సగటున రూ.1.5 కోట్లు నష్టం వస్తుందని, అంతర్జాతీయ విమానానికి ఇది దాదాపు రూ.3.5 కోట్ల వరకు ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి.

కఠిన నిబంధనల తీసుకొచ్చే అవకాశం

విమానాలకు వస్తున్న బెదిరింపులన్నీ నకిలీవే. ఇంతకుముందు అడపాదడపా ఇలాంటి బెదిరింపులు వచ్చేవి. ఇవి చాలావరకు ఆకతాయిలు చేసే పనులే అయి ఉండేవి. ఇప్పుడు మాత్రం ఒకేసారి పెద్ద ఎత్తున బెదిరింపులు వస్తుండటంతో కుట్రకోణం ఏమైనా ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటికి తోడు నవంబరు 1 నుంచి 19 వరకు ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించొద్దని ఖలిస్థానీ ఉగ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ హెచ్చరించాడు. దేశంలో విమానయాన రంగానికి ఆటంకం కలిగిస్తున్న బాంబు బెదిరింపులకు అడ్డుకట్ట వేయడం ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. బెదిరింపులకు పాల్పడే వారిని నో ఫ్లై లిస్టులో చేర్చి ఎప్పుడూ విమానాలు ఎక్కకుండా నిషేధించాలని విమానయాన శాఖ భావిస్తున్నది. దీంతో పాటు బెదిరింపులకు పాల్పడిన వారిని వారెంట్ లేకుండా అరెస్టు చేసేలా సప్రెషన్ ఆఫ్ అన్‌లాఫుల్ యాక్ట్స్ అగైనెస్ట్ సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ యాక్ట్(స్వాస్కా చట్టం)-1982కు సవరణ చేయాలని నిర్ణయం తీసుకుంది.

## గాండేయ్ స్థానానికి నామినేషన్ వేసిన కల్పనా సోరెన్



**జార్కండ్-నవభూమి:** రాష్ట్రంలో ఎన్నికల సందడి మొదలైంది. వచ్చే నెలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. జార?ండ్ ముక్తి మోర్చా నాయకురాలు, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌సతీమణి కల్పనా సోరెన్ గాండేయ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీకి దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ నామినేషన్ వేశారు. తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆమె వెంట పలువురు పార్టీ నేతలు ఉన్నారు.
కాగా, మనీలాండరింగ్ కేసులో తన భర్త, సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్‌తో ఈ ఏడాది మార్చిలో కల్పనా సోరెన్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మే నెలలో జరిగిన ఉప ఎన్నికల్లో గాండేయ్ స్థానం నుంచి గెలుపొంది తొలిసారి అసెంబ్లీకి వెళ్లారు. గాండేయ్ ఎమ్మెల్యే (జేఎంఎం) సర్ఫరాజ్ అహ్మద్ రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి దిలీప్ కుమార్ వర్మపై కల్పనా సోరెన్ 27 వేల ఆధిక్యంతో గెలుపొందారు. ఇప్పుడు అదే స్థానం నుంచి పోటీకి దిగారు.81 స్థానాలున్న జార?ండ్ అసెంబ్లీకి (%జీష్ణుతీఎష్ణుఅస ూంంవఎత్రీఎ ఙుశ్రీవష్ఱశీఅం%) రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి విడతలో 43 స్థానాలకు నవంబర్ 13న ఎన్నికలు జరగనుండగా.. మిగిలిన 38 స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు ఉంటాయి. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టి.. ఫలితాలు వెల్లడిస్తారు. రాష్ట్రంలో మొత్తం 2.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. 29,562 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఈసీ తెలిపింది. వచ్చే ఏడాది జనవరి 5తో జార?ండ్ అసెంబ్లీ గడువు ముగియనుంది.

## మున్నీ బద్నామ్ సాంగ్‌పై బాంబే ఐఐటీ విద్యార్థుల డ్యాన్స్..



**ముంబై-నవభూమి:** మున్నీ బద్నామ్ హుహీ అనే బాలీవుడ్ పాటపై బాంబే ఐఐటీ( విద్యార్థులు డ్యాన్స్ చేశారు. ఆ డ్యాన్స్‌కు చెందిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది. అయితే బాంబే ఐఐటీలో చదువుతున్న ఓ అమ్మాయి ఆ పాటపై డ్యాన్స్ చేయడాన్ని కొందరు విమర్శిస్తున్నారు. మరికొందరు ఆ డ్యాన్స్‌ను సమర్థిస్తున్నారు. ఆన్‌లైన్ యూజర్లు ఆ వీడియోను షేర్ చేశారు. ఆ డ్యాన్స్‌కు చెందిన వీడియో బాంబే ఐఐటీ తన సోషల్ మీడియా అకౌంట్‌లో మాత్రం పోస్టు చేయలేదు. బాంబే ఐఐటీ కూడా ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు. క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో ఇటీవల ఐఐటీ బాంబే విద్యార్థుల్లో 25 శాతం మంది జాబ్స్ సాధించలేదు. దీంతో ఆ ఇన్‌స్టిట్యూట్‌పై విమర్శలు వస్తున్నాయి.

## తీవ్ర తుఫాన్‌గా దానా.. ఒడిశాలోని ఆ రెండు ఆలయాలు మూసివేత

**భువనేశ్వర్-నవభూమి:** తూర్పు మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'దానా' తుఫాన్ వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా రూపాంతరం చెందింది. ఇది ఇవాళ అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.
ప్రస్తుతం ఈ తీవ్ర తుఫాను ఒడిశా లోని పరాదీప్‌కు 260 కిలోమీటర్లు.. ధమ్రాకు 290 కి.మీ దూరంలో.. బెంగాల్‌లోని సాగర్ ద్వీపానికి 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ తుఫాను

## బారాముల్లా కోర్టు కాంప్లెక్స్‌లో పేలిన గ్రెనేడ్.. ఓ పోలీస్‌కు గాయాలు



**జమ్మూ కశ్మీర్-నవభూమి:** బారాముల్ల జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లోని మలా నాలో గురువారం ప్రమాదవశాత్తు గ్రెనేడ్ పేలుడు చోటు చేసుకున్నది. ఈ పేలుడులో ఓ పోలీస్ అధికారి గాయపడ్డాడు. పేలుడు అనంతరం భద్రతా బలగాలు వేగంగా స్పందించారు. వేగంగా సంఘటనా స్థలాన్ని సందర్శించి దర్యాప్తు ప్రారంభించారు. మలా?నా లోపల ప్రమాదవశాత్తు గ్రెనేడ్ పేలిందని.. డిప్యూటీలో ఉన్న సిబ్బందిలో ఒకరు గాయపడ్డారని అధికారులు తెలిపారు. గాయపడ్డ అతన్ని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. పేలుడు ఘటనపై వచ్చే వదంతులను పట్టించుకోవద్దని ప్రజలకు సూచించారు. పరిస్థితి అదుపులో ఉందని తెలిపారు. పేలుడు ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పోలీస్ ప్రతినిధి ఒకరు తెలిపారు.
ఇదిలా ఉండగా.. పుల్వామా జిల్లాలో మరోసారి ఉగ్రదాడి జరిగింది. కశ్మీరేతర కార్మికుడే లక్ష్యంగా దాడికి పాల్పడ్డారు. త్రాల్‌లో యూపీకి చెందిన ప్రీతమ్ సింగ్ అనే ఓ కార్మికుడిపై కాల్పులు జరిపారు. దాంతో అతన్ని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. గతవారం రోజులుగా స్థానికేతర కార్మికులపై దాడులు కొనసాగుతున్నాయి. ఇటీవల సోనామార్గ్ సమీపంలో గగాంగీర్ ప్రాంతంలో జెడ్ మోర్ సొరంగం పనులు చేపడుతున్న కంపెనీలో పని చేస్తున్న కార్మికులపై ఉగ్రవాదులు దాడి చేశారు. వైద్యుడితో పాటు ఆరుగురు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. కశ్మీర్‌లోని వివిధ జిల్లాల్లో నడుస్తున్న అన్ని పెద్ద ప్రాజెక్టులలో వలస కార్మికులు పని చేస్తుంటారు. బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్‌లకు చెందిన కార్మికులు కశ్మీర్‌లోని యాపిల్ తోటలతో పాటు ప్యాకింగ్ పనుల్లో పాల్గొంటారు.



**హైదరాబాద్-నవభూమి:** మధుమేహం బాధితులు శరీరంలోని షుగర్ లెవల్స్ ఎప్పటికప్పుడు పరీక్షించుకోవడం అవసరం. దీని కోసం తరుచూ సూదితో గుచ్చుకొని శరీరాన్ని గాయపర్చుకోవడం వారికి ఇబ్బందిగా ఉంటుంది. అయితే, ఇలాంటి బాధలేకుండా సూదితో పనిలేకుండా ఈసీజీ రీడింగ్స్‌ను బట్టి శరీరంలో గ్లూకోజ్ లెవల్స్‌ను ఎప్పటికప్పుడు నిరంతరాయంగా తెలియజేసే వినూత్న పరికరాన్ని పరిశోధకులు అభివృద్ధి చేశారు. తైవాన్ ఇన్నోటెక్ ఎక్స్‌పో-2024లో ఈ పరికరాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. ఈ డివైజ్ అందించే ఈసీజీ రీడింగ్స్‌ను బట్టి నిరంతరాయంగా షుగర్ లెవల్స్‌లో మార్పులను ఎప్పటికప్పుడు గుర్తించవచ్చని పరిశోధకులు తెలిపారు.

ఈ డివైజ్‌లో ఉన్న ప్రత్యేక సెన్సార్ రక్తంలోని గ్లూకోజ్ లెవల్స్‌ను నమోదు చేస్తుందని పరిశోధకులు తెలిపారు. ఈ డివైజ్ సాయంతో గ్లూకోజ్ లెవల్స్ మాత్రమే కాకుండా రక్తపోటు, గుండెకొట్టుకొనే వేగం, శ్వాసతీసుకొనే వేగం, శరీర ఉష్ణోగ్రతల సమాచారాన్ని కూడా తెలుసుకోవచ్చని పరిశోధకులు వెల్లడించారు.






టాయిలెట్‌కు వెళ్లినప్పుడు సుఖ విరోచనం మీదే దృష్టి పెడతాం! కానీ మన జీర్ణవ్యవస్థ పనితీరు ఎంత భేషుగ్గా ఉందో తెలుసుకోవాలంటే, కమోడ్ మీద కూడా దృష్టి పెట్టాలి. టాయిలెట్‌కు వెళ్లిన తర్వాత ఫ్లష్ ఆన్ చేస్తాం. ఆ నీళ్లతో టాయిలెట్ పూర్తిగా శుభ్రపడాలి. అంటే, అశుద్ధం ఆనవాళ్లేవీ దాన్లో కనిపించకూడదు. అలా కాకుండా అశుద్ధం టాయిలెట్ గోడలకు అంటుకుని ఉండిపోతున్నా, నీళ్లతో వదిలించడం కష్టంగా ఉన్నా, మన జీర్ణ వ్యవస్థ అవసరమైనంత సమర్థంగా పని చేయడం లేదని అర్థం చేసుకోవాలి అంటున్నారు గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు. ఇలా వదలని అశుద్ధాన్ని సులువుగా సంబోధించడం కోసం, వైద్యులు, ఘోస్ట్ పూప్ లేదా, ఫాంటమ్ పూప్ అనే పేర్లు కూడా పెట్టుకున్నారు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు, మనం తినే ఆహారంలోని ప్రతిదీ పూర్తిగా జీర్ణమౌతుంది. దాంతో అశుద్ధంలో ఎలాంటి వాయువులూ, కొవ్వులూ చేరుకోవు. దాంతో టాయిలెట్‌కు వెళ్లినప్పుడు, అశుద్ధం ఎటువంటి ఆనవాళ్లూ లేకుండా తేలికగా నీళ్లతో కొట్టుకుపోతుంది. పరిపూర్ణమైన జీర్ణవ్యవస్థకు ఇదే సూచన. ఇందుకు విరుద్ధమైన లక్షణాలు టాయిలెట్‌లో కనిపిస్తే, మన జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని అనుమానించాలి. సమస్యను సరిదిద్దుకోవడం కోసం వైద్యుల సూచన మేరకు ఆహారపుటలవాట్లను సరిదిద్దుకుని, జీర్ణ వ్యవస్థను మెరుగు పరుచుకోవాలి.

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in




**న్యూదిల్లీ-నవభూమి:** ఇప్పుడు ఇష్టమైన భోజనం, వంటకం.. స్వీట్స్ క్షణాల్లో మన ముందు ఉంటుంది. అందుకు స్మార్ట్ ఫోన్లలో యాప్స్.. బ్యాంకు అకౌంట్లలో అందుకు సరిపడా డబ్బు ఉంటే చాలు. ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ యాప్సలో బుక్ చేస్తే క్షణాల్లో డెలివరీ అయిపోతుంది. ఫెస్టివ్ సీజన్ నేపథ్యంలో దేశంలోని ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్స్ కొన్ని సెలెక్టెడ్ నగరాల పరిధిలో ప్లాట్ ఫామ్ ఫీజు పెంచేశాయి. దేశ రాజధాని ఢిల్లీలో అటు స్విగ్గీ, ఇటు జొమాటో సంస్థలు ఈ ప్లాట్ ఫామ్ పెంచాయి. ఫెస్టివ్ రష్‌ను దృష్టిలో పెట్టుకునే బుధవారం నుంచే ప్లాట్‌ఫామ్ ఫీజు ఢి ల్లీ తో పాటు కొన్ని ఎంపిక చేసిన నగరాల్లో పెంచుతున్నట్లు జొమాటో తెలిపింది. దీనికి 'ఫెస్టివ్ సీజన్' ఫీజుగా నామ కరణం చేసింది. నగరానికి నగరానికి మధ్య ఈ ఫెస్టివ్ సీజన్ ఫీజులో తేడా ఉంటుందని క్లారిఫికేషన్ కూడా ఇచ్చింది. అయితే నగరాల వారీగా ఎంత మొత్తం ఫీజు పెరుగుతుందో క్లారిటీ ఇవ్వలేదు. మరో ప్లాట్ ఫామ్ స్విగ్గీ సైతం ప్లాట్ ఫామ్ ఫీజు పెంచుతున్నట్లు ప్రకటించింది. కానీ మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు.







**న్యూఢిల్లీ–నవభూమి:** పర్యావరణ పరిరక్షణ చట్టాలకు కోరలు పీకేసి నిర్వీర్యం చేశారంటూ కేంద్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. పంట వ్యర్థాలను తగలబెడితే జరిమానా విధించే 'కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఇన్ నేషనల్ క్యాపిటల్ రీజియన్ అండ్ అడ్జర్నింగ్ ఏరియాస్ యాక్ట్ ( సీఏక్యూఎం)'ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించింది. వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు అవసరమైన యంత్రాంగాన్ని రూపొందించకుండానే ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కోసం కమిషన్‌ను రూపొందించారంటూ ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా రైతులు పంట వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా వాయు కాలుష్యంతో ఢిల్లీ సతమతం అవుతున్నది. ప్రతి ఏడాది ఇదే సమస్య ఎదురవుతున్నప్పటికీ సీఏక్యూఎం అమలుకు పంజాబ్, హర్యానా రాష్ట్రాలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు, మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురు చూస్తున్న చిత్రం రాజాసాబ్  హార్రర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మారుతి డైరెక్ట్ చేస్తున్నాడు. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా రాజాసాబ్ పోస్టర్ విడుదల చేశారని తెలిసిందే. రాజసం ఆయన బ్లడ్‌లోనే ఉంది.%వివాదరహితుడైన పాలనాదక్షుడు 2025 ఏప్రిల్ 10న వస్తున్నాడు.. అంటూ విడుదల చేసిన మోషన్ పోస్టర్‌లో రాజసం ఉట్టి పడే రాయల్ లుక్‌లో కొంచెం చమత్కారంగా, కొంచెం భయానకంగా కనిపిస్తున్న రాజాసాబ్ స్టిల్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది.రాజాసాబ్ మోషన్ పోస్టర్ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. యూట్యూబ్‌లో విడుదలైన 24 గంటల్లో 8.3 మిలియన్ల వ్యూస్ రాబట్టి నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ప్రభాస్ మేనియా ఎలా ఉందో ఈ ఒక్క అప్‌డేట్‌తో అర్థమవుతోంది.రాజాసాబ్‌లో మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ (%మీుశ్రీుజఱఅఝ వీశీష్ట్రుఱఅ%), ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే షేర్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతున్న సీన్లు అభిమానుల్లో జోష్ నింపుతున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.